సామాజిక సమానత్వానికి నిలువుటద్దాలు

- అన్ని వర్గాల వారికి అందుబాటులో కమ్యూనిటీ హాళ్లు
- గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు కృషి

గురజాల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సామాజిక సమానత్వానికి నిలువుటద్దాలుగా నిలిచేలా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్లు ఎంతో ప్రయోజనకరంగా మారాయి. కులం, మతం, వర్గం, ప్రాంతం చూడకుండా అందరికి సౌకర్యవంతంగా ఉండేలా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్లు ఆయా వర్గాల్లో ఆనందోత్సవాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి కులానికి వారి ప్రాంతంలో ఒక కమ్యూనిటీ హాలలు నిర్మించి శుభకార్యాలు చేసుకునేందుకు వీలు కల్పించడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని గురజాల, దాచేపల్లి, మాచవరం, పిడుగురాళ్ల మండలాల్లో 7.50 కోట్ల ఖర్చుతో 66 కమ్యూనిటీ హాళ్లు నిర్మించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు పెద్ద పీట వేస్తూ ఈ హాళ్ల నిర్మాణం గురజాల చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టారు. గతంలో పేదలు ఏమైనా శుభకార్యాలు చేసుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. ప్రైవేట్


జంగమహేశ్వరపురంలోని కమ్యూనిటీ హాల్

కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్లకు అద్దెలు భరాయించలేక ఇబ్బందులు పడేవారు. నడిరోడ్లపై శుభకార్యాలు చేసుకోవాల్సిన దుస్థితి వుండేది. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్లు సామరస్యాన్ని పెంపొందించేలా ఉన్నాయి. ఆయా కులాల వారీగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్లు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆ వర్గ ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం తమపై ఆర్థిక భారం తగ్గించిదని చెబుతున్నారు. పెళ్లిళ్ల, తదితర శుభకార్యాలు చేసుకోవాలంటే ఇక నుంచి తమ కమ్యూనిటీ హాల్‌లో చేసుకుంటామంటున్నారు. వీటిని నిర్మించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గంలో ఇలా :

..గురజాల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో దాచేపల్లి, గురజాల, మాచవరం, పిడుగురాళ్ల మండలాల్లో 66 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టారు. అందుకుగాను 7.42 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఇప్పటికి 28 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, 9

మండలం	ఎస్సీ	ఎస్టీ	బీసీ	ఓసీ/జనరల్
గురజాల	6	0	3	5
దాచేపల్లి	6	0	2	7
మాచవరం	8	0	3	4
పిడుగురాళ్ల	12	1	5	4
మొత్తం	32	1	13	20

కమ్యూనిటీ హాళ్లు చివ రిదశకు చేరుకున్నాయి. 29 కమ్యూనిటీ హాళ్ల పనులు ప్రారంభించారు. వీటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ఆయా వర్గాల వారికి అందుబాటులో ఉంచేలా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చర్యలు చేపట్టారు.

అభివృద్ధే లక్ష్యంగా పాలన



అభివృద్ధే లక్ష్యంగా పాలన అందించాం. మొదటి నగర పంచాయతీగా గురజాల రూపుదిద్దుకుంది. మొదటి కమిటీగా మేము చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలిచిపోవాలనే ఆలోచనతో ముందుకు సాగాం. మా మార్కు కనిపించాలనే ఏకైక లక్ష్యంగా పనిచేశాం. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదేశాల మేరకు గురజాల రూపురేఖలు మార్చాం. అభివృద్ధి పరంగా గురజాల–జంగమహేశ్వరపురం గ్రామాలు ముందుకు సాగాయి.

– పోలు పవన్మయి వీరారెడ్డి, నగర పంచాయతి చైర్ పర్సన్, గురజాల

జగనన్నతోనే అన్ని వర్గాల సంక్షేమం


ప్రచారరథంపై నుంచి అభివాదం చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: అర్హతే ప్రామాణికంగా గడచిన ఐదేళ్లు రాష్ట్రంలోని వివక్షలేని సుపరిపాలన అందించిన జగనన్నతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారంరాత్రి మండలంలోని తుమ్మకోట గ్రామంలో నర్సరావుపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పి. అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ జగనన్న పాలనలో గ్రామంలో రూ. 1.20 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, చరిత్రలో పేద ప్రజల పిల్లలకు కూడ కార్పొరేట్ పాఠశాలల విద్యకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఫేజ్–11 కింద రూ. 1.25 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. గ్రామానికి సంబంధించి రూ. 21.80 లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ. 20.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ సెంటర్ ఏర్పాటు, రూ. 1.25 కోట్ల జడ్పీ హైస్కూల్ అభివృద్ధి పనులు, రూ. 30 లక్షలతో ముస్లిం సోదరులకు షాదీఖానా నిర్మాణం, రూ. 28 లక్షలతో మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులు, రూ. 24 లక్షలతో మంచినీటి బోర్లు, మోటర్లు ఏర్పాటు, రైతులకు క్రాఫ్ ఇన్సూరెన్స్ కింద రూ. 1.17 కోట్లు అందచేత, డ్వాక్రా మహిళలకు 4 విడతలుగా ఆసరా కింద రూ. రూ. 2,73 కోట్లు, 308 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ చేయుత కింద రూ. 57.75 లక్షలు అందచేసిన విషయాన్ని గ్రామస్తులు మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నలబాలునాయక్, జడ్పీ వైస్ చైర్మన్ శౌంతిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ సాముల సంపూర్ణమ్మ, మాజీ సర్పంచ్ పోట్ల ముత్తయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల సత్య వెంకటరామి రెడ్డి(రాంబాబు), జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్త ఉమ, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, సొసైటీ అధ్యక్షులు మేకల మల్లయ్య, ఎంపీటీసీలు షేక్ జానీ భాష, షేక్ సుభానీబీ, పార్టీ నాయకులు నలబోతుల మల్లయ్య, ముక్కా శ్రీను, ఎస్‌కే మహ్మద్ షరీఫ్, కర్రా సత్యా నందం, షేక్ మహ్మద్ జాన్, కారంపూడి సుభానీ, చంద్రయ్య, రూత్‌బాబు, కె. బాబు, సైసావలి, మేకల గోపి పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు



దాచేపల్లి: సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ హోరెత్తిస్తోంది. ఎన్నికల నేపథ్యంలో దాచేపల్లి నగర పంచాయతీతో పాటు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ మేనిఫెస్టో ద్వారా చేసే పనులను కూడా ప్రజలకు చెప్పారు. ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తుండటంతో గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను నాయకులు కోరారు.

30 మంది పై కేసు నమోదు చేసిన పోలీసులు

వెల్దుర్తి: మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో బుధవారం జరిగిన దాడి కేసులో ఇరువర్గాలకు సంబంధించిన 30 మంది పై కేసు నమోదు చేసినట్లు మాచర్ల రూరల్ సిఐ సురేష్ గురువారం తెలిపారు. అన్నీ రకాలుగా విచారణ జరిపి ఇరు వర్గాల సమాచారం మేరకు 30 మంది పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దీని పై పూర్తి వివరాలు సేకరించిన తరువాత కేసులు నమోదు చేసే అవకాశముందన్నారు. గ్రామంలో ఎటువంటి వివాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పికెట్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించినట్లు సిఐ పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక



పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో పలువురు చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి 16, 17 వార్డులకు సంబంధించి సమక్షంలో పలువురు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల పవన్‌రెడ్డి, చల్లగుండ్ల సంతోష రావు, బంకా శివనాగ్, రవి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 15 కుటుంబాలు చేరిక

దాచేపల్లి : మండలంలోని తంగెడ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో 15 కుటుంబాలు చేరాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నాయకులు దేవళ్ల వీరాస్వామి, ఆరికట్ల మల్లారెడ్డి, బీరవల్లి శౌర్రెడ్డి, కాసర్ల నరసింహరెడ్డి, గొగిరెడ్డి వెంకటరెడ్డి, ఉప్పుతల నరసింహరావు, వట్టి రామచంద్రారెడ్డి, షేక్ సైదా, ఉప్పుతల యల్లయ్య, జానీ పాల్గొన్నారు.

జగనన్నకు అందరం అండగా ఉందాం

మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు

మాచర్ల రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు అందించడమే కాకుండా వారి రాజకీయ ఉన్నతి కోసం ఏ రాష్ట్రంలో కేటాయించని ఎంపీ, ఎమ్మెల్యేల సీట్లను అందించిన జగనన్నకు అందరం అండగా ఉందామని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రాయవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించి మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించడమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు నామినేటెడ్ పోస్టుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ల ప్రకారం పోస్టులు అందించిన గొప్ప పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. బడుగు వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం క్రమం తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్న జగనన్నకు మనందరం అండగా ఉండి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చామకూర వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గ్రామ పార్టీ ఇన్‌ఛార్జి కొత్తా చినపరెడ్డి, సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ పినపాటి ప్రవీణ్, కన్వీనర్ కొమ్ము ఏసుబాబు, పేరుపోగు విజయ్‌బాబు, పొన్నాల సామేలు, యాకోబు, కొమ్ము దేవయ్య, నందిగం సురేష్ తదితరులున్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు

ప్రజల మనిషి పీఆర్కేను గెలిపించండి

ప్రభుత్వ విప్ పీఆర్కే మాతృమూర్తి రాములమ్మ



దుర్గి: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న తన కుమారుడు పిన్నెల్లి రామకష్ణారెడ్డికి మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ పీఆర్కే మాతమూర్తి రాములమ్మ, సోదరి జవ్వాజి నాగమణి ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని కంచరగుంట, శ్యామరాజుపురం, ధర్మవరం, మంగాపురంతండా గ్రామాలలో ప్రభుత్వ లబ్ధిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిమానమున్న నాయకుడు పీఆర్కే అన్నారు. నమూనా ఈవీఎం మిషన్‌తో ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల ఎంపీపీ సాములు, సంపూర్ణమ్మ, సర్పంచులు జానకిరాము, కలుకూరి రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు, దేవరకొండ పున్నారావు, అరిగెల కొండలు, మాదాసు భిక్షమయ్య, కలవల వీర గోవిందరావు, ఎంపీటీసీ బొంత కృష్ణ, కోటా రాజు, కొప్పుల కొండలు, కేతావత్ శ్రీనునాయక్, కొత్త వెంకటేశ్వర్లు, రామచంద్ర యాదవ్, కొత్త శివరాం, మాదాసు హనుమంతు, గంగారావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ బెదిరింపులకు భయపడేది లేదు


శ్రీరాంపురంతండాలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న పీఆర్కే సతీమణి రమాదేవి

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి

వెల్దుర్తి: తెలుగుదేశం పార్టీ రౌడీమూకలు చేస్తున్న దాడులకు భయపడేది లేదని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి అన్నారు. గురువారం మండలంలోని శ్రీరాంపురంతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తుంటే ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక ఓటమి భయంతో మహిళల పై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు మంచి చేసి ఓట్లు అడగాలే తప్ప, బెదిరింపులకు పాల్పడితే ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరన్నారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా కృషి చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్, గిరిజన మహిళలు చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేరంగుల యేగయ్య, పిన్నెల్లి వెంకటరెడ్డి, మోదుగుల వెంకటరెడ్డి, రెంటచింతల మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, కౌన్సిలర్లు గట్ల అరుణకుమారి, వేముల కళ్యాణి, మాజీ కౌన్సిలర్ అనంతరావమ్మ, మాజీ సర్పంచ్ కె హనుమానాయక్, పి లక్ష్మానాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగులు నాయక్, ఎం గోవిందునాయక్, అంజనీకుమార్ నాయక్, బాణావత్ బాలునాయక్, పాత్లావత్ సక్రునాయక్, కళావత్ చిన్నా నాయక్, పానుగోత్ సాంబనాయక్ తదితరులున్నారు.


రమాదేవికి చిత్రపటాన్ని అందజేస్తున్న మేరాజోత్ హనుమంత్ నాయక్

జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందాం

త్రిచక్ర వాహనంపై దివ్యాంగుడు విస్తృత ప్రచారం

మాచర్ల రూరల్: దివ్యాంగులకు మనోధైర్యానిచ్చి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎంగా చేసుకుందామని దివ్యాంగుడు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ పలువురిని ఆకర్షిస్తున్నాడు. గురువారం మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు గాలి శ్రీనివాసరావు గ్రామ గ్రామాన తన త్రిచక్ర వాహనంతో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ పలువురిని అకట్టుకున్నాడు. కాలికి పోలియో వచ్చి నడవలేని పరిస్థితిలో ఉన్న శ్రీనివాసరావు జగనన్న అందించిన బ్యాటరీతో నడిచే త్రి చక్ర వాహనంపై ప్రచారం చేస్తున్నాడు. వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఓట్లు వేసి జగన్ మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరుతున్నాడు. ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామ గ్రామాన వీధుల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్నాడు. ఇప్పటికే రాయవరం, కంభంపాడు, జమ్మలమడక, కొత్తపల్లి, కొప్పునూరు, పశువేముల గ్రామాల్లో పర్యటించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.


ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న దివ్యాంగుడు గాలి శ్రీనివాసరావు

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

- సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్



మాచర్ల రూరల్: ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నిర్భయంగా, ప్రశాంతంగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్ అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం హోం ఓటింగ్‌లో 162 మందికి గాను 153 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోస్టల్ బ్యాలెట్లు 2,568కి గాను 2,368 ఓట్లు పోలయ్యాయన్నారు. ఈ రెండు ప్రక్రియలు ప్రశాంతంగా వారికి అన్ని సౌకర్యాలు కల్పించి ఓటు హక్కును వినియోగించినట్లు చెప్పారు. 13న జరగనున్న ఎన్నికల్లో 299 పోలింగ్ బూత్‌లలో లోపల, బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర బలగాలతో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఐదుగురు ఆయుధాలతో కలిగిన పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని, దీని కోసం ఐదు కంపెనీల ప్రత్యేక బలగాలను తీసుకువచ్చినట్లు చెప్పారు. వీటిలో 153 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిగేందుకు ప్రత్యేక కంట్రోల్‌రూమ్‌లు, టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఓటు వేసే వారు గుర్తింపు తప్పనిసరి : పోలింగ్ రోజున ఓటు వేసే ఓటర్లు తప్పనిసరిగా ఎన్నికల అధికారి అందించిన నూతన ఓటరు కార్డును, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఎన్ఆర్‌ఈజీఎస్, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్టు కార్డులను ఏదో ఒకటి ఒరిజినల్ తీసుకుని పోలింగ్ కేంద్రాలకు రావాలని, వచ్చిన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్స్, టెంట్లు, వాటర్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Kasu Mahesh Reddy, S/o. Venkata Krishna Reddy, R/o. Door No. 12-1-18, Prakash Nagar, Narasaraopet Town, Palnadu District.**

Name of Political party: **Yuvajana Sramika Rythu Congress Party.**

Name of Election: **Legislative Assembly of Andhra Pradesh.**

Name of constituency: **100-Gurazala Assembly Constituency.**

I, **Kasu Mahesh Reddy,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases

Sl. No:	Name of the Court	Case No: and Dated	Status of Case	Sections of Acts concerned and brief description of offence(s)
1	Prl. Junior Civil Judge Court, Gurazala, Transferred to Spl. Court, Vijayawada on point of	Cr. No: 24/2017 of Dachepalli PS in C.C. No:54/2018	Pending Trial	Sect.143, 149 & 341 of IPC
2	jurisdiction Junior Civil Judge Court, Piduguralla.	Cr.No:57/2019 of Machavaram PS	Deleted Kasu Mahesh Reddy vide Cr.No. chargesheet filed on 16.05.2019 C.C. No: awaited and protest petition pending.	Sect.147, 148, 188 r/w 149 of IPC
3	Junior Civil Judge Court, Piduguralla	Cr.No:557/2017 of Pidiguralla PS	Case was referred as mistake of fact vide C.No:153/referred/ STOP(Sol)/2020 dated 15.10.2020.	Sect.143, 341, 342, 506, 188 r/w 34, 283 r/w 149 of IPC. 7 CLA 1932.
4	Junior Civil Judge Court, Piduguralla Addl. Junior Civil	Cr.No:41/2018 of Pidiguralla PS	Case was referred as mistake of fact C.No:152 /referred/ TOP(Sol)/2020 dated 15.10.2020	Sect.143, 341, 188 r/w 149 of IPC.
5	Judge Court, Narasaraopet	Cr.No:112/2019 of Narasaraopet Town PS	The case was quashed on 20.10.2010	Sect.341 of IPC and 32 of Indian Police Act.

B) Details about cases of Convictions for

Sl. No:	Name of the Court & Date of Order	Description of the offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	NIL	NIL	NIL

Sd/- KASU MAHESH REDDY

చంద్రబాబుకు జగన్ భయం పట్టుకుంది

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్


మాట్లాడుతున్న మేరాజోత్ హనుమంత్ నాయక్

వెల్దుర్తి: మాజీ సీఎం చంద్రబాబుకు ఎన్నికల్లో ఓటమి చెందుతానన్న జగన్ భయం పట్టుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ అన్నారు. గురువారం వెల్దుర్తి లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రశాంతంగా ప్రచారం చేస్తున్న రమాదేవి, హోంమంత్రి తానేటి వనిత, బనాగానపల్లిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి సతీమణి పై టీడీపి గూండాలు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. సమావేశంలో ఎం అంజనీకుమార్ నాయక్, ఎం బాలునాయక్, ఎం స్వతంత్ర నాయక్, బి రాము నాయక్ పాల్గొన్నారు.